క్లుప్తంగా

మహేశ్వరస్వామి సన్నిధిలో మద్రాసు హైకోర్టు జడ్జి



కార్తికేయన్ దంపతులకు స్వామివారి చిత్ర పటం అందజేస్తున్న ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమా మహేశ్వర స్వామిని మంగళవారం మద్రాసు హైకోర్టు జడ్జి సీవీ కార్తికేయన్ దంపతులు దర్శించుకున్నారు. జడ్జీ దంపతులకు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏకశిలా రూపంలో కొలువైన శ్రీ శివపార్వతులకు అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం జడ్జి దంపతులను సన్మానించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

ఆంజనేయస్వామికి వెండి పాదుకలు బహూకరణ

బేతంచెర్ల: పట్టణంలోని గౌరిపేటలో వెలసిన ఆంజనేయస్వామికి రూ.90 వేల వెండి పాదుకలను భక్తుడు రామాంజనేయులు బహూకరించారు. ఈ మేరకు మంగళవారం వెండి పాదుకలను ఆలయ కమిటీ సభ్యులు మారుతి కృష్ణ, బుగ్గన విశ్వనాథ్‌రెడ్డి దాతకు అందజేశారు. స్వామి వార్ల ప్రత్యేక పూజల అనంతరం అర్చకుడు శ్రీకాంత్ శర్మ దాతకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు



స్వామివారిని దర్శించుకుంటున్న కాటసాని ఓబుల రెడ్డి

అవుకు: మండల కేంద్రం అవుకులోని కోటవీధిలో వెలసిన శ్రీ భూలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ నేత కాటసాని ఓబుల రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఓబుల్ రెడ్డికి అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అవుకు బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, నాయకులు నీరుకట్టు కిట్టన్న, వేటూరి రమణ, జక్కా మధు, రామాంజినేయులు, వెంకటేశ్వర్లు, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మిరెడ్డిపల్లె వృషభాల రాజసం

వెల్దుర్తి(కృష్ణగిరి): క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లెలో మంగళవారం ఏబీఎం చర్చి సంఘం ఆధ్వర్యంలో గిరకబండి పోటీలు నిర్వహించారు. 15 జతల ఎద్దులు పాల్గొనగా బొమ్మిరెడ్డిపల్లెకు చెందిన మనోజ్ ఎద్దులు విజేతలుగా నిలిచి రూ.10,016 గెలుచుకున్నాయి. ద్వితీయ, తృతీయ స్థానాలలో లద్దగిరి బీఎస్‌ఆర్ ఎద్దులు, లక్ష్మీపురం చిన్నయ్య ఎద్దులు నిలిచి వరుసగా రూ.5,016, రూ.3,016 గెలుచుకున్నాయి. దాతలు మల్లెపల్లె వెంకటేశ్వర్లు, నరసింహులు, సునీల్ కుమార్, చర్చి సంఘం పెద్దలు విజేతలకు బహుమతులందించారు. వెల్దుర్తి ఏబీఎం మెయిన్ చర్చిలో మహిళలకు కబడ్డీ, ఇతరత్రా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందించినట్లు సంఘం సెక్రటరీ, జెడ్పీటీసీ సభ్యుడు దాదిపోగు సుంకన్న తెలిపారు.

అవాస్తవాలు ప్రచారం చేయడం బీసీ జనార్దన్‌రెడ్డి నైజం



మాట్లాడుతున్న సర్పంచ్ శృతి

సంజామల: మండల పరిధిలోరి పేరుసోముల గ్రామ సర్పంచ్ అందనం శృతి భర్త ఓబులేసు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు పచ్చపత్రికలో వచ్చిన వార్త అవాస్తవం అని సర్పంచ్ అందనం శృతి ఖండించారు. ఈ మేరకు మంగళవారం పేరుసోములలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశలో ఆమె మాట్లాడారు. పేరుసోములలో సోమవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి నిర్వహించారన్నారు. నా భర్త ఓబులేసుకు ఉద్దేశ పూర్వకంగా మద్యం తాగించి టీడీపీలో చేరుతున్నట్లు కండువాలు వేశారన్నారు. వ్యక్తులను మభ్యపెట్టడం, అవాస్తవాలను ప్రచారం చేయడం బీసీ నైజమని విమర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమను సర్పంచ్ చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి చెందిందని, మా రాజకీయ జీవితం వైఎస్సార్‌సీపీతోనే కొనసాగుతుందన్నారు.

ఘనంగా శ్రీ చౌడేశ్వరిదేవి సహస్రదీపాలంకరణ సేవ

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో సహస్రదీపాలంకరణ సేవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈఓ రామానుజన్ అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన అభిషేకం తదితర పూజలు జరిగాయి. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు సహస్రదీపాలంకరణ సేవా కార్యక్రమాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా'

- వేడుకలా ప్రారంభమైన ఆటల పోటీలు
- ఉల్లాసంగా పాల్గొన్న క్రీడాకారులు
- బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని



బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు మంగళవారం బనగానపల్లె, డోన్ నియోజకవర్గాల్లో వేడుకలా ప్రారంభమయ్యాయి. ఆటల పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఆటల పోటీల్లో క్రీడాకారులు ఉల్లాసంగా పాల్గొన్నారు. మండల కేంద్రం బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ సచివాలయ స్థాయిలో ప్రారంభమైన ఈ క్రీడల్లో క్రీడాకారులు తమ ప్రతిభను చూపించి మండల, నియోజకర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. క్రీడా కారులను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులను కూడా అందజేయడం జరుగుతుందని, క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివ రామయ్య, ఎంఈఓలు స్వరూప, శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అత్తార్‌జాహెద్ హుస్సేన్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, అబ్దుల్‌ఫైజ్, గ్రామ పంచాయతీ ఈఓ ఖలీల్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన పోటీలను ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రాగిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి తదితరులు ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్, తదితర పోటీలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, ఎంపీడీఓ సయ్యదున్నీసా, తహసీల్దార్ పుష్పకుమారి, ఈఓపీఆర్‌డీ రాధిక, ఈఓ గోపీనాథ్, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, దశరథరామిరెడ్డి, చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, అమడాల శంకరయ్య, మాచిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: గ్రామీణ స్థాయి నుంచే క్రీడలు,క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పేరుతో అతి పెద్ద క్రీడా సంబరాలు నిర్వహిస్తుందని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల గ్రామ సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో క్రికెట్ పోటీలను జెడ్పీచైర్మన్ ప్రారంభించి కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపర్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యతో పాటు క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, ఎంఈఓ అబ్దుల్ కలాం, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాలసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంజామల: మండల కేంద్రం సంజామలతో పాటు నొస్సం, ఆకుమల్ల, కానాల,పేరుసోముల తదితర గ్రామ సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సంజామల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను ఎంపీడీఓ నాగకుమార్, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సంజామల సర్పంచ్ గుండం రాజేశ్వరమ్మ, ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకట రామిరెడ్డి,ఎంఈఓలు రాజయ్య,ఈశ్వరయ్య ప్రారంభించారు. వివిధ గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన పోటీలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకుమల్ల సర్పంచ్ నూలి చిన్న వెంకటయ్య, గౌరిగారి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు ఎస్‌సీ బాబు, ఉయ్యాలవాడ ఖాశీం బాషా, ఉసేని, సూర్య నారయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి,గూడాల శేఖర్ రెడ్డి తదితరులు అధికారులతో కలిసి ప్రారంభించారు.

అవుకు: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. అవుకులో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మీ క్రీడాపోటీలను ప్రారంభించారు. అదేవిధంగా ఉప్పలపాడులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, అన్నవరంలో సర్పంచ్ మాదిరెడ్డి సాయినాథ్ రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లాల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, రామాపురంలో సర్పంచ్ బందెల సువార్తమ్మ, సంగపట్నం, చెన్నంపల్లె గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు ఆటల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబు, ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, ఎంఈఓలు శ్రీధర్ రావు, వెంకటేశ్వర రెడ్డి, ఏఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆటల పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం



పోటీలు ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం



పోటీలను ప్రారంభిస్తున్న చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న గుండం శేషిరెడ్డి

● బనగానపల్లె రూరల్ : ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పలుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఆటల పోటీలను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. అలాగే పసుపలలో ఎంపీపీ మానసవీణ, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్దన్‌రెడ్డి ప్రారంభించగా కైప గ్రామంలో వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు ప్రతాప్‌రెడ్డి, వీరారెడ్డి ఆటల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో పసుపల సర్పంచ్ మోహన్ బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వర్ నాయక్, గుండం మల్లికార్జునస్వామి ఆలయ ధర్మకర్త రాజేశ్వరప్ప, మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగశేఖర్, మండ్ల భూపాల్‌రెడ్డి, కాతా వెంకటసుబ్బారెడ్డి, పుల్లారెడ్డిలు పాల్గొన్నారు.

● ప్యాపిలి: స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆటల పోటీలను జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రంగన్న, వైఎస్సార్ సీపీ నాయకులు నిజాం, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు క్రీడా పరికరాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురంలో ఎంపీడీఓ వెంగన్న, సర్పంచ్ గుమ్మగాల్ల రాజు, ఉప సర్పంచ్ సత్యం రెడ్డి, ఎంపీటీసీ లు శేషు, వెంకట లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఆడుదాం– ఆంధ్రా క్రీడా పోటీలను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా పట్టణంలోని శేషా రెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణలో కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ రాష్ట్ర డైరక్టర్ ముర్తుజావలి, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజా హుసేన్ లు ప్రారంభించారు. సిమెంట్ నగర్ గ్రామంలో సర్పంచ్ ఏస్తేరమ్మ, ఎంపీటీసీ ఇందిరమ్మ, పంచాయతీ కార్యదర్శిలు రాజేష్, ఆశయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలను తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాల్లో సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, ముబీనా, ఇబ్రహీమ్, నాగజ్యోతి, సుశీలమ్మ, ఎల్లయ్య, సునీల్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు గూని నాగరాజు, బీర వోలు నాగేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, యకోబ్, యోబ్, భాస్కర్ రెడ్డి, పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ హెచ్‌ఆర్ జీఎం రాఘవ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్ పాల్గొన్నారు.



బేతంచెర్ల పట్టణంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి



రంగాపురంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

డోన్ రూరల్ : మండలంలో లో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు అట్టహసంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని చిన్నమల్కాపురం గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్రీడాపోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, వలసల వైఎస్సార్ సీపీ నాయకులు హనుంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ బద్దల నాగరాజు, హెల్త్ సూపర్‌వైజర్ చెన్నయ్య, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాశిరెడ్డినాయన ఆరాధనోత్సవం



పూజలు నిర్వహిస్తున్న జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని నాయినపల్లె రోడ్డులో వెలసిన ఆధ్యాత్మిక గురువు, అవదూత కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవాలు మంగళవారం పారిశ్రామిక వేత్త పేరం బయ్యపురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాశిరెడ్డి నాయన విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన అనంతరం వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కాశిరెడ్డి నాయనను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, నాయకులు నందకిషోర్‌రెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ పోరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు మృతి



ఎ.డంకేశ్వరరావు (ఫైల్)

డోన్ : వైఎస్సార్‌సీపీ సేవాదళ్ డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు డంకెశ్వరరావు (50) అనారోగ్యంతో మృతి చెందాడు. హైదరాబద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. డంకెశ్వరరావు వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి చురుకైన కార్యకర్తగా సేవలందించారు. సేవాదళ్ అధ్యక్షునిగా కొనసాగుతున్న కొనసాగుతున్న డంకెశ్ మృతి పార్టీకి తీరని లోటని మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజ్ కుమార్‌యాదవ్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామచంద్రుడు, పట్టణ శాఖ అధ్యక్షుడు కురుకుంద హరి, యువజన విభాగం మండల, పట్టణ అధ్యక్షులు చిరంజీవి, రాజవర్ధన్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షడు పోస్టుపపాద్ సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుంటుంబానికి పార్టీతో పాటు మంత్రి బుగ్గన్న అండగా ఉంటారన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బేతంచెర్ల: మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామ సమీపాన బ్రిడ్జి వద్ద మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం, ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాల మేరకు సిమెంట్ నగర్ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు యకోబ్ కొడుకు డేవిడ్, మరో వ్యక్తి నాగరాజు పని నిమిత్తం బేతంచెర్ల వచ్చి వెళ్తున్నారు. బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో శేషారెడ్డి సీహెచ్‌సీకి తరలించారు. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి బాధితులను పరామర్శించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు 108 వాహనంలో తరలించారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సంక్షేమ పథకాల బ్రోచరును అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాన ప్రాధాన్యనిస్తున్నారని, పేదల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారం బనగానపల్లె పట్టణం సచివాలయం-3 పరిధిలోని ఖాజీవాడ కాలనీలోని నాగుకట్టవీధి, నాయక్‌వాడి మసీద్ ఏరియా, నాయీ బ్రహ్మణ కాలనీల్లో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హాయంలో జన్మభూమి కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పేదలకు అన్యాయం చేశారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎవరి సిఫారసు అక్కరలేదని, అర్హత ఉంటే చాలు.. మీ ముంగిటకే సంక్షేమ పథకాలు వస్తున్నాయన్నారు. మీ కుటుంబాలకు మేలు జరిగింటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలువాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, ఇన్‌చార్జీ తహసీల్దార్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓలు స్వరూప, శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, ఈఓ ఖలీల్, జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, షేక్‌ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, నూకల వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్, అలివుశేన్, నాగేష్, యూనుస్, గోరేసా, మహబూబ్ వలి,మాబాషా,ఖాజా అమీర్, ఖమ్మర్, అబ్బాస్, అలిఅబ్బాస్, న్యామతుల్లా, గౌండవలి, జనార్దన్, దేవుడు, అర్సత్, ఆటో హనీఫ్, జనూన్, ఆటోబాషా బాలు కంబగిరి తదితరులు పాల్గొన్నారు.

నేడు బెలుం బైపాస్ రోడ్డుకు భూమి పూజ

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని బెలుం సమీపంలోని బెలుం గుహల నుంచి ఎస్సీ కాలనీ మీదుగా బెలుం శింగవరం రోడ్డు వరకు బైపాస్ నిర్మాణానికి బుధవారం సాయంత్రం భూమి పూజ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరవుతారని చెప్పారు. అలాగే నందిపాడులో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ ప్రారంభిస్తారన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాలను విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.

కుష్టు వ్యాధి అనుమానితులను గుర్తించాలి

డోన్ రూరల్ : కుష్టు వ్యాధి అనుమానితులను గుర్తించాలని హెల్త్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్ సూచించారు. మండల పరిధిలోని కొత్తబురుజు ప్రాథమిక వైద్యశాలలో మంగళవారం ఏఎస్‌ఎం, ఆశావర్కర్లకు కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన కుష్టు వ్యాధి లక్షణాలను వివరించారు. ఏ మాత్రం వ్యాధి లక్షణాలు కనిపించినా వారిని వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని, డాక్టర్‌లు పరీక్షించి నిర్ధారిస్తారన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఎంలు పెద్దక్క, ఇందిరా, లతా, గీతా, రెహానా, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తలారి కంబయ్య మృతికి సంతాపం

బనగానపల్లె రూరల్: మండలంలోని రాళ్లకొత్తూరు గ్రామ సమీపంలో సోమవారం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన తలారి కంబయ్య మృతికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంతాపం తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని ఉన్న తలారి కంబయ్య మృతదేహాన్ని పరిశీలించి ప్రమాద కారణాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలు గా అండగా ఉంటానని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : పట్టణంలోని మౌలాలి స్వామి కొండ కాలనికి చెందిన ఔలాద్‌హుస్సేన్(75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మృతుడి ఇంటి వద్దకు వెళ్లి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు మూర్తుజా, అలిఅబ్బాస్, లియఖాత్ అలి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారం

కొలిమిగుండ్ల: కనకాద్రిపల్లె వద్ద ప్రధాన రహదారిపై ఎగువ ప్రాంతంలో సోమవారం సాయంత్రం కంటైనర్ లారీ సాంకేతిక కారణాలతో వెనక్కి వచ్చి రోడ్డుపై అడ్డంగా నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిన విషయం తెలిసిందే. గ్రామస్తుల సహకారంతో పోలీసులు ఎట్టకేలకు మంగళవారం మధ్యాహ్న సమయానికి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపారు. ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుండటంతో నిలిచిపోయిన లారీ పక్కనే జేసీబీ సాయంతో రాళ్ల గుట్టలను చదును చేశారు. అయితే ఇరువైపులా భారీ వాహనాలు అధిక సంఖ్యలో నిలిచిపోవడంతో బస్సులు, ఇతర వాహనాలను చింతలాయిపల్లె, తిమ్మనాయినపేట మీదుగా మళ్లించారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆటల పోటీలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా ఆటల పోటీలకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ 47 రోజుల పాటు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బాడ్మింటన్ డబుల్స్ పోటీలు సాగుతాయన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం సచివాలయస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జరిగే మొట్టమొదటి రాష్ట్ర వ్యాప్త క్రీడా మహోత్సవం అన్నారు. జీవన శైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్నందున, వాటిని నివారించడానికి ఉత్తమ మార్గాల్లో వ్యాయామం ఒక మార్గమన్నారు. ఈ క్రీడా పండగా ద్వారా అట్టడగుస్థాయి నుంచి మంచి జీవన శైలిని కొనసాగించే అలవాటును ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలన్నారు. అలాగే మహిళలు బాలికలు క్రీడాలపై ఆసక్తిని పెంపెందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టిపెట్టడమే కాకుండా ఆరోగ్యమైన జీవితాన్ని గడిపే అలవాటును అలవర్చేందుకు, గ్రామీణుల ప్రతిభను ప్రదర్శించడనికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం క్రీడలు చేపట్టిందని వివరించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు ప్రతియేటా డిసెంబర్‌లో నిర్వహిస్తామన్నారు. యువత క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి గుర్తింపు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షేక్‌ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గాథం శెట్టి వేనుగోపాల్, రామచంద్రారెడ్డి, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

హోరా హోరీగా బండలాగుడు పోటీలు

డోన్ టౌన్ : పట్టణ సమీపంలోని ఉడుములపాడు దత్తాత్రేయస్వామి జయంతి పురస్కరించుకొని మంగళవారం నిర్వహించిన రాతి దూలం పోటీలు హోరాహోరీగా సాగాయి. అనంతపురం జిల్లా కుందనకోట చెన్నప్ప, నాగసముద్రం జయరాంరెడ్డి వృషభాలు నిరీత సమయంలో 808 అడుగులు ప్రథమ స్థానంలో నిలిచాయి. ద్వితీయ స్థానంలో ప్యాపిలి మండలం పీఆర్ పల్లె గ్రామానికి చెందిన చిన్న నాగన్న వృషభాలు, తృతీయ స్థానంలో ఆలీబుల్స్ నిలిచాయి. మొదటి బహుమతి రూ. 50వేలు తాటిమానుకొత్తూరు గ్రామానికి చెందిన జమ్మన్నస్వామి, ద్వితీయ బహుమతిగా రూ.25వేలు దత్తనగర్‌కు చెందిన హోటల్ కిట్టు, కమలాపురం టెంకాయల శ్రీను, తృతీయ బహుమతిగా రూ.15వేలు దత్తగర్‌కు చెందిన తెలుగు ప్రతాప్ విజేత వృషభాల యాజమాన్యాలకు అందజేశారు.

నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ

డోన్ టౌన్ : కర్నూలుకు చెందిన వ్యాపారవేత్త కొట్రికె శేషావలి తన పెళ్లిరోజును పురస్కరించుకుని స్థానిక కొండపేటకు చెందిన పేద కుటుంబానికి బస్తా బియ్యంతోపాటు నెలసరిపడు నిత్యావసర సరుకులను స్ఫూర్తి సేవా సమితి సభ్యులతో కలిసి అందజేశారు. అనంతరం రైల్వే స్టేషన్, అమ్మ హోటల్, పాత బస్టాండ్ తదితర కూడళ్లలోని యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా స్ఫూర్తి సేవా సమితి సభ్యుల పట్టణానికి చెందిన శ్రీకాంత్, శ్రీలేఖ దంపతుల సహకారంతో పట్టణంలోని వైఎస్ నగర్‌లో ఉన్న వృద్ధాశ్రమం, ఓబులాపురం గ్రామ సమీపంలోని శ్రీకాశిరెడ్డి నాయన వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేశారు.

ప్రతిభను వెలికితీయడమే 'ఆడుదాంఆంధ్రా' లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాములు

డోన్ : క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీయడమే ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల లక్ష్యమని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయ స్థాయి నుంచి క్రీడాకారులను నిర్వహిస్తోందన్నారు. ఈ మేరకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, షటిల్ లాంటి టోర్నమెంట్‌లను నిర్వహించే కార్యక్రమానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో శ్రీకారం చుట్టిందన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రభుత్వం ఇప్పటికే ఆరోగ్య సురక్ష ద్వారా వివిధ రకాల వ్యాధులను నిర్మూలించేందుకు ఇంటి వద్దకే వైద్యులను పంపి మందులను అందజేస్తుందని గుర్తు చేశారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పోస్టుపసాద్, పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, యువజన విభాగం అధ్యక్షుడు ఆర్‌ఈ రాజవర్ధన్, నాయకులు దినేష్‌గౌడ్, నాగిరెడ్డి, కౌన్సిలర్లు రైల్వే నాగేంద్ర, సుంకన్న, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.